ఈనాడు
తూర్పుగోదావరి
ఆదివారం 15 ఏప్రిల్ 2018 •• 20 పేజీలు

**భానుగుడిసెంటర్:** జేఎన్టీయూకేలో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ ఇంఛార్జి ఉప కులపతి ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచంలో ఉత్తమమైన రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించి ఆంగ్లేయుల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి అంబేడ్కర్ అన్నారు. మహోన్నత వ్యక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రెక్టార్ కె.పూర్ణానందం మాట్లాడుతూ కార్మికుల హక్కులు, మహిళా సాధికారితకోసం అంబేడ్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు, ఓఎస్డీ కేవీ రమణ, తదితరులు పాల్గొన్నారు.